క్లుప్తంగా

అంబలి కేంద్రం ప్రారంభం



పిట్లం: మండల కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ఎస్సై విజయ్‌కొండ శుక్రవారం ప్రారంభించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అనుకూలంగా చలివేంద్రంతో పాటు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

వృథాగా భగీరథ జలాలు



నిజాంసాగర్: మండలంలోని కొమలంచ గ్రామ శివారులో మిషన్ భగీరథ జలాలను స్కవరింగ్ పేరుతో వృథా చేస్తున్నారు. నాలుగు రోజుల నుంచి నీటిని సరఫరా చేయకపోవడంతో పలు గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. శుక్రవారం నుంచి సింగూరు ద్వారా మిషన్ భగీరథ నీరు పైపులైన్ల ద్వారా సరఫరా చేయడంతో స్కవరింగ్ కోసం వందలాది క్యూసెక్కుల నీరు వృథా చేస్తున్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ



బాన్సువాడ: పోటీ పరీక్షలకు సిద్ధమతున్న వారికి ఉచితంగా శిక్షణ ఇస్తామని ఆ సంస్థ అధ్యక్షుడు గోపాల్‌సింగ్ ఠాకూర్ వెల్లడించారు. ఇందులో భాగంగా బాన్సువాడలో శుక్రవారం మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గోపాల్, సుధాకర్, కృష్ణ, కృష్ణగౌడ్, సంతోష్‌గౌడ్, కోటయ్య, సాయిలు, గంగాధర్ పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం



తాడ్వాయి: మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో పలువురు పోలీసులు, యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా, డివిజన్, మండల అధ్యక్షులు రాజన్న, రమేష్‌రెడ్డి, కిష్టారెడ్డి, సర్పంచ్ సంజీవులు, వైస్ ఎంపీపీ నర్సింలు, బీజేపీ నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, సైంటిస్టు ఎల్లారెడ్డి, ఎస్సై ఆంజనేయులు, వీడీసీ చైర్మన్ రాజు పాల్గొన్నారు.

హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

బాన్సువాడ రూరల్: మండలంలోని కొత్తాబాదిలో ఉన్న మోడల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించనున్న పరీక్షకు సంబంధించిన హాల్ టిక్కెట్లను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపల్ ఫకీరయ్య తెలిపారు. విద్యార్థులు అరగంట ముందుగానే సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.

వంట పాత్రల పంపిణీ



భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లిలో జరిగిన అగ్నిప్రమాదంలో యశోద అనే మహిళ సర్వం కోల్పోవడంతో వీడీసీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సారెడ్డి శుక్రవారం బాధిత కుటుంబానికి వంట పాత్రలు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు అశోక్, సుమన్, రాజు, రమేశ్, సిద్ధరాములు పాల్గొన్నారు.

జిల్లా సాధనలో యువత భాగస్వాములు కావాలి

బోధన్: ప్రత్యేక జిల్లా సాధన కోసం సాగుతున్న ఉద్యమంలో యువత భాగస్వాములు కావాలని న్యాయవాదులు కోరారు. ప్రత్యేక జిల్లా కోసం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 117వ రోజుకు చేరాయి. దీక్షలో పట్టణ యువకులు నిమ్మ శ్రీనివాస్, కొలిగోట క్రిష్ణ, భిక్షపతిలు కూర్చున్నారు. న్యాయవాది గంగారెడ్డి దీక్షలను ప్రారంభించారు. ముందుగా శిబిరంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

ప్రపంచ మేధావి అంబేడ్కర్

- చదువుతోనే ఆయన ఉన్నతస్థాయికి ఎదిగారు
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- జిల్లా వ్యాప్తంగా అంబేడ్కర్‌కు నివాళులర్పించిన రాజకీయ నేతలు



రాజంపేటలో..



దేవునిపల్లిలో..



కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీలో..



రాజంపేట : సుద్దముక్కపై..



బీబీపేట పోలీసు స్టేషన్‌లో..



కామారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..



ఎల్పుగొండలో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ



ఎల్లారెడ్డిలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఇతరులు



లింగంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేందర్



తాడ్వాయిలో ర్యాలీ..



గాంధారి ఎంపీడీవో కార్యాలయంలో..

సాక్షి, నెట్‌వర్క్: చదువుతోనే బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ వేధావి అయ్యాడని, అందుకు పుట్టిన ప్రతి బిడ్డను చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన లింగంపేట మండలం మెంగారం గ్రామంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే పెద్దదన్నారు. బానిసత్వం, సాంఘిక దురాచారాలు, అస్పృశ్యత, అంటరానితనాన్ని రూపుమాపి సమసమాజ నిర్మాణం కోసం పాటుపడిన సంఘ సంస్కర్త అంబేడ్కర్ అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎల్లారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార బిచ్కుంద, మద్నూర్‌లలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ దళితుల అభ్యున్నతికే కాకుండా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం లభించాలని ఆశించారని ఆమె పేర్కొన్నారు. మాచారెడ్డి మండలం ఎల్పుగొండలో కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కామారెడ్డిలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం తదితర పార్టీ నేతలు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.



భిక్కనూరులో..



నిజాంసాగర్‌లో..



మద్నూర్‌లో మహాజన సోషలిస్ట్ పార్టీ నేతలు..



బిచ్కుందలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార



కామారెడ్డిలో బీఆర్ఎస్ నాయకులు..



కామారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు..



కామారెడ్డిలో సీపీఎం నాయకులు



కామారెడ్డిలో బీజేపీ నాయకులు..

పేదల కోసమే రంజాన్ కానుక



బిచ్కుందలో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



బోర్లంలో లబ్ధిదారులకు కిట్లు పంపిణీ..

బిచ్కుంద: కుల మతాలకు అతీతంగా పండుగలు జరుకుందామని ఎంపీపీ అశోక్ పటేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం బిచ్కుందలో ముస్లిం నిరుపేదలకు రంజాన్ కానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బాలు, నాయకులు వెంకట్‌రావు దేశాయి, శేక్‌పాషా, అసద్ అలీ, సంజీవ్ పటేల్, ముఖీద్, అబ్రార్ పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రంజాన్ సందర్భంగా దుస్తులు పంపిణీ చేస్తోందని బోర్లం సర్పంచ్ సరళ అన్నారు. శుక్రవారం బోర్లంలో పలువురికి రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఎంపీటీసీ శ్రావణి, ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి,సయ్యద్ జలీల్, అమీన్‌హుస్సేన్, అర్షద్‌ఖాన్, మహిబూబ్, అహ్మద్, సులేమాన్,ఇమ్రాన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు



నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండల కేంద్రంలోని ఆరవ వార్డులో రెండు రోజులుగా నల్లాల ద్వారా నీరు సరిగా రావడం లేదు. రోజూ నీరు సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు పంచాయతీ సిబ్బందికి ఈ సమస్య గురించి చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వీధిలో ఒకే ఒక నల్లా ఉన్నా అందులోనూ సరిగా నీరు సరఫరా కావడం లేదు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



ఎల్లారెడ్డిలో నిర్వహించిన వారోత్సవాల్లో సిబ్బంది



మద్నూర్‌లో..

ఎల్లారెడ్డిరూరల్: విధుల్లో భాగంగా అమరులైన సిబ్బందికి అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆ శాఖ సిబ్బంది నివాళులర్పించారు. వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తామని ఫైర్ ఆఫీసర్ కిష్టయ్య తెలిపారు.

మద్నూర్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఇంచార్జి ఫైర్ ఆఫీసర్ వినోద్ మాట్లాడుతూ 1946 ఏప్రిల్ 14న మంటలు ఆర్పే క్రమంలో 46 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని అప్పటి నుంచి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భూముల కబ్జాపై చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న సర్పంచ్ నల్లపు అంజలి

దోమకొండ: ఆముదాలపల్లె అంజనేయస్వామి ఆలయ భూముల కబ్జాపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ ప్రతినిధులు దోమకొండ పాలక వర్గానికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం దోమకొండ సర్పంచ్ నల్లపు అంజలి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. దోమకొండలో కుక్కలు, పందుల బెడద నివారించాలని తీర్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, ఎంపీటీసీ సభ్యులు సదానంద, ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి



నస్రుల్లాబాద్: మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో సుబ్రమణ్యం ఉపాధి హామి పనులను పరిశీలించారు. ఉపాధి కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందకి ఇసూచించారు. రోజు కూలి రూ. 250పైగా వచ్చేలా పని చేయించాలని ఆయన సూచించారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

బీబీపేట: బీఆర్ఎస్‌కు చెందిన బీబీపేట మూడవ వార్డు సభ్యుడు చిన్నోళ్ల దేవరాజుతో పాటు కుర్మ సంఘానికి చెందిన పలువురు శుక్రవారం మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమాగౌడ్, మండల అధ్యక్షుడు సుతారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

ప్రమాదకరంగా రోడ్డు పక్కన గుంత



రహదారి పక్కన తవ్విన గుంత

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రధాన రహదారిపై కొత్త హనుమాన్ ఆలయం వద్ద ఉన్న గుంత ప్రమాదకరంగా ఉంది. అక్కడే మూలమలుపు ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేబుల్ వైర్ కోసం తవ్విన గుంతలు పూడ్చకకుండా వదిలేశారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పక్కన తవ్విన గుంతలను పూడ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జోరుగా మొక్కజొన్న కోతలు



కోడిచిరలో మొక్క జొన్నను కోస్తున్న యంత్రం

మద్నూర్: మండలంలోని కోడిచిర, పెద్ద టాక్లీ, సుల్తాన్‌పేట్, పెద్ద తడ్గూర్, దన్నూర్ తదితర గ్రామాల్లో మొక్కజొన్న పంట కోతలు జోరుగా కొనసాగుతున్నాయి. దీంతో కూలీలు దొరకని పరిస్థితి నెలకొనడంతో యంత్రాలకు డిమాండ్ పెరిగింది. మండలంలో రెండు వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగైనట్లు మండల వ్యవసాయశాఖ అధికారి రాజు తెలిపారు. ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి వస్తోందని ఆయన వెల్లడించారు.

ఆధ్యాత్మికం

■ పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి కృషి



దోమకొండ: పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి షబ్బీర్‌అలీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. కల్యాణోత్సవానికి షబ్బీర్ అలీ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఆలయ అభివృద్ధి పనులకు ప్రాదాన్యత ఇచ్చానని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లపు అంజలి, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, ఆలయ కమిటీ అధ్యక్షుడు పున్న లక్ష్మణ్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

■ ఘనంగా సంతోషిమాత హారతి

భిక్కనూరు: మండల కేంద్రంలోని నగరేశ్వరాలయంలో హారతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

■ సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు



కామారెడ్డి రూరల్: ఇల్చిపూర్ శివారులో కొలువుదీరిన సరస్వతీ మాత ఆలయంలో ఫల పంచామృతంతో అభిషేకం చేశారు. అనంతరం కుంకుమ అర్చనలు నిర్వహించారు. నిజామాబాద్‌కు చెందిన కంఠాలే జనార్ధన్, నవనీత దంపతులు అమ్మవారి అలంకరణకు చీర సమర్పించారు. సూర్యప్రకాష్, విశాల దంపతులు పెళ్లి రోజు సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్, కోలాల సిద్దాగౌడ్, రోండ్ల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ గ్రామ దేవతలకు ముడుపుల సమర్పణ



నస్రుల్లాబాద్: మండలం కేంద్రంలో ఉన్న గ్రామ దేవతలకు స్థానికులు ముడుపులు సమర్పించారు. వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అరిగె సాయిలు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కంది మల్లేష్, గ్రామ పెద్దలు లచ్చయ్య, మహేందర్ గౌడ్, మైశాగౌడ్, లింగం, సాయిలు తదతరులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభ



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు చేసిన జార్జిరెడ్డి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐఎంఎల్ జిల్లా నాయకులు గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఉద్యమాలు చేస్తూ వారిని చైతన్య పరిచిన నాయకులు జార్జి రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సాయరెడ్డి, దేవన్న, దేవరాజ్, శ్రీను, లత, రాజమణి, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువుల ఆస్పత్రి



వర్ని: నిజామాబాద్ జిల్లాలో పాడి ఉత్పత్తిలో వర్ని మండలం ప్రథమ స్థానంలో ఉంది. అలాంటి వర్నిలో పాడి పశువులకు చికిత్స అందించే ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకోకపోవడం గమనర్హం. నేడో రేపో కూలిపోవడానికి ఆస్పత్రి భవనం సిద్ధంగా ఉంది. 80 సంవత్సరాల క్రితం గ్రామ రైతులు విరాళాలు పోగు చేసి పశువుల ఆస్పత్రి భవనాన్ని నిర్మించారు. భవనం స్లాబు పెచ్చులు ఊడి ఇనుప రాడ్లు బయటకు వచ్చి ఎప్పుడు పడిపోతుందోనని ఆస్పత్రి సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. వర్షం పడితే భవనం స్లాబ్ నుంచి నీరుకారి ఆస్పత్రి మొత్తం జలమయమవుతోంది. ఆస్పత్రిలో ఉన్న మందులు, ఇతర పరికరాలు నీటితో తడిసిపోతున్నాయి. ఐదారు సంవత్సరాల నుంచి శిథిలావస్థకు చేరిన భవనం స్థానంలో మరో భవనం నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

ఆదాయం పాడి పరిశ్రమపైనే..

వర్ని, సత్యనారాయణ పురం, కోటయ్య క్యాంప్, అంతాపూర్, పాట్టిగుట్ట, సేవాలాల్ తండా తదితర గ్రామాల పశువులు వర్ని ఆ స్పత్రికి తీసుకువచ్చి చికిత్స చేయిస్తారు. రైతులు ప్రధానంగా వ్యవసాయం పాడిపైనే జీవనం సాగిస్తున్నారు. వర్నిలో సు మారు 18 వందల పాడి పశువులు ఉండగా ప్రభు త్వ డెయిరీ విజయాతో పాటు మరో 15 ప్రైవేటు డె యిరీలు ఉన్నాయి. ఇక్కడి రైతులు గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర నుంచి మేలు జాతి పశువులను తీసుకువచ్చి పాల వ్యాపారంతో పాటు పశువుల వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు, ప్రజాప్రతినిధులు వర్ని ఆస్పత్రి విషయంలో చర్యలు తీసుకొని పాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరుతున్నారు.